# ఉపకారికి అపకారము

జియాలక్ష్మి

దయానందంలో అంతటి సహృదయత, సహకారం, మంచితనం ఉండటం నా అదృష్టం. కాకపోతే నా కూతురికి ఇంత మంచి సంబంధాన్ని కుదుర్చుతాడా??

అతడు వ్రాసిన లెటరు ఎన్నిసార్లు చదివినా ఇంకా చదవాలనే అన్పిస్తుంది. ఎలాగయినా నా చిట్టి తల్లి అదృష్ట జాతకురాలు!!

దాని సంబంధం కోసం ఎంత తిరిగానని? ఎంత హైరానా పడ్డానని?? అయినా ఫలితం లేకపోయింది. విసుగొచ్చి, నా మీద నాకే కోపమొచ్చి ఏదో సందర్భంలో దయానందం చెవిలో వేసాను.

చెప్పినట్టుగానే గొప్ప కుటుంబంతో వియ్యం కుదిర్చాడు. అబ్బాయి ఇంజనీరు. ఏ విధమైన బాదరాబందీ లేదు. ఒక్క తమ్ముడు మాత్రం ఉన్నాడు. అతడు కూడా ఇంజనీరింగే చదువుతున్నాడు.

అస్తిపాస్తులు చెప్పుకోదగ్గ ఉన్నాయి. డబ్బుకి కాక, గుణంకి, మర్యాదకి, శీల్యతకి ప్రాధాన్యత ఇచ్చే కుటుంబం వారిది.

అంతకంటే ఇంకేం కావాలి? కొన్ని రోజులు ఆగినా మంచి సంబంధం కుదిరింది! అదే పది వేలు.

అప్పుడే భోజనం చేసివచ్చి, వక్కపొడి నములుతూ వాలుకుర్చీలో వెనక్కి వాలుతూ తృప్తిగా నిట్టూర్చాను.

వెంటనే దయానందంకి లెటరు వ్రాయాలని అన్పించింది. ఇంత మంచి చేసిన వాడికి కృతజ్ఞతలు తెలుపుకోవటం నా కనీస కర్తవ్యంగా భావించి– "జానకీ! టేబుల్ మీద ఇన్‌లాండ్ కవరుంటుంది. ఇలా ఇయ్యి" అని కేకేసాను వంటింట్లో ఉన్న మా ఆవిడకు వినపడేలా.

"దయానందం అన్నయ్యకా.... నా నమస్కారాలు చెప్పండి" అంటూ లోపలి నుంచి లెటరు తెచ్చి ఇచ్చింది జానకి.

వ్రాసాను–

దయానందంకి,

ప్రేమతో వ్రాయునది–

నువ్వు వ్రాసిన లెటరు అందింది. విషయం తెలుసుకుని ఎంతో సంతోషించాం.

ఆ భగవంతుడే నీ రూపంలో మా సమస్యని పరిష్కరించాడని ఎంతో పొంగి పోయేం. నీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ విషయానికి నీకు మేమెంతో ఋణపడి ఉంటాం.

అబ్బాయి రామంకి నిన్ననే ఇక్కడికి బదిలీ అయింది. అదొక సంతోషకరమైన వార్త.

విశాలాక్షిని, అమ్మాయిని నేను అడిగినట్టు చెప్పు. జానకి నీకు హృదయపూర్వక నమస్కారాలు తెలిపింది.

అమ్మాయి సువర్ణ సంతోషానికి హద్దుల్లేవు. తను కూడా నమస్కారాలు చెప్పింది. జవాబు వ్రాయి.

ఉంటాను

కరుణానిధి

లెటరు మడిచి, అంటించి, ఎడ్రస్సు వ్రాసి అమ్మాయిని పిలిచి ఇచ్చాను– వెంటనే పోస్టు చెయ్యమని. కవరు తీసుకొని రివ్వున పావురంలా పరుగుతీసి వీధి ప్రక్కనే ఉన్న పోస్టు డబ్బా దగ్గరకు వెళ్ళింది.

సరిగ్గా ఆ సమయంలో

పోస్టుమాన్ టెలిగ్రామ్ తెచ్చి యిచ్చాడు. నాకు టెలిగ్రాము న్యూస్ అంటే భయం. వణుకుతున్న చేతులతో మడత విప్పి చదివాను.

నా కాళ్ళ క్రింద భూమి బ్రద్దలయ్యింది!!?

రెండు నిముషాల క్రితం నా ఊహల్లో సజీవంగా ఉన్న దయానందం ఇకలేడు అన్న నిజం నా మనసు జీర్ణించుకోలేక పోతోంది.

అప్రయత్నంగా నా కళ్ళు తడి అయ్యాయి. జానకి భోరున ఏడ్చింది. సువర్ణకసలు నోట మాటే రాలేదు. స్థాణువులా ఉండిపోయింది.

నా ఇంట్లో శుభం జరగబోతున్న ఇలాంటి తరుణంలో... అంతటి అశుభం దయానందం కుటుంబానికి జరగడం నా దురదృష్టం.

వెంటనే బయలుదేరాను విజయనగరం. దయానందం చివరి చూపుకైనా దక్కుతాడని.

* * * * * *

నేను వెళ్ళేటప్పటికే అన్నీ జరిగిపోయాయి. విశాలాక్షి నన్ను చూసి "అన్నయ్యా! ఎంత ఘోరం జరిగిపోయిందో చూశావా??" అంటూ కరిగిన మేఘంలా వలవల ఏడ్చేసింది. నా గుండె చెరువయ్యింది!!

హఠాత్తుగా గుండెపోటు వచ్చి చనిపోవటం అరుదు కాకపోయినా మరీ అంత ఆరోగ్యంగా ఉన్న మనిషి అకస్మాత్తుగా చచ్చిపోవటం అందరిని ఆశ్చర్య చకితుల్ని చేసింది.

ఏం చేస్తాం??

పుట్టే వాడికి చావు తప్పదు. చచ్చేవాడు పుట్టకా తప్పదు. అలా అని సరిపెట్టుకుని మనసు కుదుట పరచుకున్నాను.

అక్కడ్నుంచి బయల్దేరే ముందు నాకో విషయం తెలిసింది. అది నిర్ధారణ చేసుకుందామని విశాలాక్షిని అడిగితే– "అవునన్నయ్యా! అమ్మాయివలనే జరిగింది. ఇదంతా?" అంది రహస్యంగా.-

"ఏవిఁటమ్మా నాకు అర్థం కావట్లేదు!!" అన్నాను. దయానందంకి ఒకే ఒక్క కూతురుంది. పేరు శ్రీలత. కాకినాడలో చదువుకుంటోంది.

"అమ్మాయి చెప్పిన ఆ గుండెలు బ్రద్దలు చేసే విషయంవలనే ఆయన గుండె ఆగిపోయింది." కళ్ల నీళ్ళు తుడుచుకుంటూ అంది. గొంతు గాద్గదికంగా మారిపోయింది.

"ఏవిఁటమ్మా అది??"

ఎంతో రహస్యంగా నా చెవిలో చెప్పింది. నా గుండె కొలిమిలా మండింది!!

మూల కూర్చుని ముసుగేసుకొని ఏడుస్తున్న శ్రీలత వైపు చూసి నాకు పట్టరాని కోపం వచ్చింది.

మహానుభావుడు దయానందం కడుపులో చెడబుట్టింది. ఛీ! అగ్నిహోత్రంలాంటి పవిత్రమైన కులంలో జన్మించి, ఇలా వంశాన్ని అప్రతిష్ట పాలు చేస్తుందా?

చదువుల పేరు చెప్పి, పట్నంలో తిరిగి ఆకర్షణకు లోనయి, ప్రేమలు... దోమలు అనుకుని చివరకి నిండు జీవితాన్ని బలి చేసుకునే వారిని ఎవరు రక్షిస్తారు?

ఉపకారం తప్ప అపకారం తెలియని జాలి హృదయుడు దయానందంకి ఈ విషయం తప్పక గుండెను చీల్చేసి ఉంటుంది.

నాకు కళ్ళు తిరిగినంత పనయ్యింది.

విశాలాక్షితో " చూడమ్మా!! జరిగిందేదో జరిగిపోయింది. కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది. ఎవరిని నిందించీ ప్రయోజనం లేదు. ముందు ఆ కుర్రాడెవడో కనుక్కున్నావా" అన్నాను.

"ఎన్నిసార్లు ప్రయత్నించినా చెప్పటం లేదన్నయ్యా. ఒకటే ఏడుపు."

"దానివలన సమస్య పరిష్కారమవుతుందా??"

"అదే నేను చెబుతున్నాను. దాన్ని చూస్తుంటే నాకు పిచ్చెక్కి పోతోంది. కన్న తండ్రిని పొట్టన పెట్టుకుంది ముదనష్టపు ముండ!" తిట్టింది విశాలాక్షి కడుపు తరుక్కుపోతుండగా.



"ఎందుకు దానిని తిట్టటం? ఆయన కాలం చెల్లి పోయింది వెళ్ళి పోయాడు... దేనికీ మనం భాద్యులం కాం.... అంతా నిమిత్త మాత్రులమే.... నువ్వేం బాధపడకు. నయానో, భయానో అమ్మాయి దగ్గర నిజాన్ని నేను కనుక్కుంటాను." అని నా కళ్ళని తుండుగుడ్డతో తుడుచుకొని– శ్రీలత దగ్గరికెళ్ళి, ప్రక్కన కూర్చుని–

చాలా నెమ్మదిగా, అనునయంగా "అమ్మా!! అమ్మ చెప్పింది నిజమేనా??" అనడిగాను.

మనిషి చిగురుటాకులా వణికి పోయింది. నా హృదయం మీద తలవాల్చి భోరున ఏడ్చేసింది.

"చదువుకున్న దానివి నువ్వే నీ గురించి జాగ్రత్త పడకపోతే మేం ఏం చెయ్యగలమమ్మా??"

"నన్ను క్షమించు మామయ్యా" అంది కళ్ళ నీళ్ళతో. ఇంట్లో ఈ విషయం కదపటం సానుకూలంగా ఉండదని "లే. లేచి వెళ్ళి మొహం కడుక్కుని రా!!" అన్నాను.

వచ్చింది.


మనిషి ఏడ్పు. ఏడ్పు చాలా నీర్సించి పోయినట్టు కన్పిస్తోంది.

* * * * * *

పార్కులో ఇద్దరమూ కూర్చుని ఉండగా శ్రీలతని

# ధర్మ పథం

## యాచనను గురించి




మానవుడు సంఘ జీవి. ఇతరుల సహాయం మనిషికి అవసరం. ఇతరులను యాచించకుండా తన పనిని జరుపుకోవడం అసాధ్యం. ఒక్క డబ్బును విడిచి దేనినైనా అడగడం అనుచితం కాదు. ఉత్తమ, మధ్యమ, అధమ భేదాలుగల మానవుల్లో ఉత్తములు, మధ్యములు సహాయపడతారు. అడగకుండానే పరిస్థితులు గమనించి ఉత్తములు, అడిగితే మధ్యములు తోడ్పడగలరు. అధములు సహాయం చెయ్యరు; అంతే కాకుండా పనులు జరగకుండా అడ్డు పడతారు. ఒక వేళ కోటికీ, లక్షకూ ఒకడు సహాయపడినా, అతని సహాయం తీసుకోవడం తగదు. ఏమంటే- ఆ సహాయం వెనుక ఏదో స్వార్థం ఉండనే ఉంటుంది. పరోపకార స్వభావం గల ఉత్తములు ఏ సందర్భంలోనైనా సహాయం చెయ్యలేకపోయినా, యాచకునికి బాధ అనిపించదు. కాని, అధముని వల్ల ఉపకారం జరిగితే అది బాధగానే ఉంటుంది. దీనిని బట్టే "యాచ్నామోఘావరమధి గుణే- నాధమే లబ్ధకామా" అనే సూక్తి ఏర్పడింది. ఉత్తముణ్ణి యాచిస్తే, అది వ్యర్థమైనా మంచిదే! కాని అధముని వల్ల నెరవేరిన కోరిక మేలైనది కాదు. ఇక ధన విషయం- మానవుడు ఇతరులని డబ్బు యాచిస్తే చాలా తేలికగా చూడబడగలడు "తృణాదపి లఘు స్తూలః తూలాదపిచ యాచకః" అనే సూక్తి ప్రసిద్ధమై ఉన్నది. 'గడ్డి పోచకంటే ప్రత్తి తేలికైనది. ఆ ప్రత్తికంటే కూడా యాచకుడు తేలిక' అని దీని అర్థం. ఎంతో పరిచయం, స్నేహం ఉన్న వారినైనా డబ్బు అడిగితే వాళ్ళు వెనక తీస్తారు. ఏదో సాకు చెప్పి మొండి చేయి చూపిస్తారు. అప్పుగా ఇమ్మని అడిగినా లాభం ఉండదు. ఇదే పద్ధతి అప్పిచ్చిన డబ్బు తిరిగి వస్తుందనే నమ్మకం ఉండదు. అప్పు అడిగితే పరిచయం, స్నేహం దెబ్బ తింటాయి. ఆత్మాభిమానం గల వారు ఆర్థికంగా కష్టాలకు గురియై, తిండికి లేక మల మల మాడుతున్నా ఎవ్వరినీ యాచించరు. భార్య నిర్బంధం వల్ల కుచేలుడు ధనార్థి అయి శ్రీమంతుడగు శ్రీకృష్ణుని వద్దకు వెళ్ళినా, 'శ్రీకృష్ణుడు ఏమి కావాలి?" అని అడిగినా- తన కోరికను నోరు విడిచి చెప్పలేకపోయాడు. శ్రీకృష్ణుడే పరిస్థితిని గ్రహించి అతణ్ణి శ్రీమంతుణ్ణి చేశాడు. ఈ గాథ అందరూ ఎరిగినదే!

ఏ సహాయాన్నయినా యాచించవచ్చును గాని, ధనాన్ని మాత్రం యాచించ కూడదు. అది మనిషిని చాలా చులకన చేస్తుంది.

—బులుసు వేంకట రమణయ్య

అడిగాను–

"అతనెవరు" అని. సమాధానం చెప్పలేదు.

"ఎందుకు తొందర పడ్డావమ్మా" మళ్ళీ అడిగాను.

సమాధానం లేదు. మౌనంగా ఏడుస్తోంది.

గొంతులో స్వరం మారి కోపంగా "నిన్ను లోబరుచుకున్న వాడికి నీపై నైతిక బాధ్యత వహించవలసిన అవసరం లేదా??" గద్దించాను.

నాకు బాగా కోపం వచ్చింది. అప్పుడు చెప్పింది–

"ఆయన పేరు రామం" అని.

ఆ పేరు వినగానే ప్రక్కలో బాంబు పడ్డట్టు అదిరి పోయాను.

ఆత్రుతగా "పూర్తి వివరాలు తెలుసా?" అనడిగాను.

"రెవిన్యూ ఆఫీసులో పని చేస్తుంటారు. పూర్తి

### ఉపకారికి అపకారము

పేరు జి. పట్టాభిరామం. కొద్ది రోజుల క్రితమే కాకినాడ నుంచి వాళ్ళ సొంత ఊరు బదిలీ అయ్యింది."

నాకు చెంప మీద చెళ్ళున కొట్టినట్లయింది. ఇంత దారుణం చేసిన వాడు నా పుత్రుడే అని తెలిసి గుండె మండిపోయింది. వాడొక మనిషిలా అన్పించలేదు. ఒక హంతకుడిలా అన్పించాడు. ఒక మంచి మనిషిని పొట్టన బెట్టుకున్న రాక్షసుడిలా అన్పించాడు.

సిగ్గుతో తలదించుకున్నాను.

అసలు వీళ్ళిద్దరికి ఇటీవల కాలంలో రెండు కుటుంబాలు దగ్గరయినట్లు తెలియదు. ఒక వేళ తెలిసినా ఒకరి గురించి ఇంకొకరికి తెలిసి ఉండదు. లేకపోతే ఈ విధంగా జరిగి ఉండకపోను.

ఎలాగయితేనేం నా గుండెలో చిచ్చుపెట్టాడు.

* * * * *

విజయనగరంలో నాలుగు రోజులు ఉన్న తరువాత, విశాలాక్షి మనసు కుదుట పడ్డాక అక్కడ్నించి బయలు దేరాను. నా కొడుకు తరపున ఆమెకు క్షమాపణలు చెప్పి "చెల్లెమ్మా!! నువ్వేం బాధపడకు. దైవ వశాత్తు మనకి అనుకూలంగానే జరిగింది. నేను ఇంటికి వెళ్ళగానే ముహూర్తాల పెళ్ళి లెటరు వ్రాస్తాను. సువర్ణ పెళ్ళి, శ్రీలత పెళ్ళి ఒకేసారి చేసేద్దాం" అన్నాను.

ఆమె మొహంలో ఆనంద రేఖ వెల్లి విరిసింది. అనుకున్నట్లుగానే ఇద్దరికి ఘనంగా పెళ్ళిళ్ళు జరిపించాను. □